

హరిప్రసాద్ కంబైన్స్

పొరుగింటి పుల్లకూర

దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాత: అట్లూరి హనుమంతరావు

అన్నపూర్ణా ఫిలింస్

మనిషి సుఖపడలేకపోవడానికి కారణం వేరే ఏంలేదు

“ఉన్నదానిమీద నిర్లక్ష్యం
లేనిదానిమీద ఆరాటం”

యిదే ఈ పొరుగింటి పుల్లకూర చిత్రకథ.

... పా ట లు ...

—⟶—

ట నెం. 1　　　　　　　　　　　　రచన : వేటూరి సుందరరామమూర్తి.

పాడినవారు : పి. సుశీల

ల్లవి :　చుక్కలలో దిక్కులలో ఈ రేయి
పాడింది మా పెళ్ళి సన్నాయి
చెలరేగెను తీయని పులకింత
వెన్నెలకూడా వేడివేడిగా
ఆరడిపెట్టి గారడిచేస్తే ఏమైపోనమ్మా-నేనేమైపోనమ్మా

రణం 1　వెళ్లొస్తానన్నది కన్నెతనం
వచ్చేశానన్నది కలికితనం
వెళ్లు మరీ - ఊఁ వెళ్లమరి అన్నదమ్మా పడుచుతనం
వెళ్ళలేక ఉండలేక ఉన్నచోట నిలువలేక
తుళ్ళి తుళ్ళి పడిందీ ఆడతనం　　　　॥పల్లవి॥

రణం 2 వయసొచ్చిన పిల్లకీ వలపే అందం
వలపుకాసుకే బంధం
మనసిచ్చిన వేళ మాటే మంత్రం
అదే మంగళసూత్రం
కలలుగనీ, మనసుపడీ కౌగిలిలో కరగాలని
ఎదురుచూచీ, నిదురకాచీ, ఆ రూపే మది నిలిపిన
కన్నె మనసె కళ్యాణ మంటపం　　　　॥పల్లవి॥

పాట నెం. 2

రచన : శ్రీ దాశరథి
పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం, సుశీల

అతడు : నీ కొంగున బంగరు రంగులతో - మంగళగీతం రాసేనా
నీ మెరిసే మురిసే బుగ్గలపై - ముద్దుల బొమ్మలు గీసేనా

ఆమె : నీ మంగళ గాన తరంగంలో - పొంగుతు నాట్యం చేసేనా
నీ పెదవులు గీసిన బొమ్మలలో - కోటి గులాబులు విరిసేనా

॥పల్లవి॥

ఆమె : నీ పాటకు పల్లవినై - నీ తోటకు మల్లియనై
నీ కథలకు నేనే నాయికనై
నీలో ఊహలు రేపేనా - నిన్నే ఊయల ఊపేనా

అతడు : నీ అందెల సవ్వడినై - ఆ సవ్వడి సరిగమనై
ఆ సరిగమలో నీ మధురిమనై
నీలో సుధలను నింపేనా - వీడని తోడుగ నిలిచేనా

॥పల్లవి॥

ఆమె : నీ పెదవికి కానుకనై - నీ తీయని కోరికనై
అనురాగం చిందే గీతికనై
నీ తనువంతా నిండేనా - నా కన్నుల నిన్నే దాచేనా

అతడు : నీ సిగలో సంపెగనై - నీ మోమున కుంకుమనై
నీ వలపుల సందిట బందీనై
నీ కనుపాపగ నిలిచేనా - నీలో పాపగ పెరిగేనా ॥పల్లవి॥

పాట నెం. 3

రచన : శ్రీ అప్పలాచార్య

పాడినవారు : రామకృష్ణ, యస్. ఆర్. అంజలి

అతడు : రోజాను చూచిన కన్నులతో
మొగుడ్ని చూస్తే చులకనలే
పొరుగింటి పుల్లకూర
ఎంతో రుచిగా వుండునులే

ఆమె : సరిసరి సరిసరి – తెలిసెను, తెలిసెను ॥పల్లవి॥

అతడు : సైకిల్ సవారి బాగుందా
సరదా యిప్పుడు తీరిందా
రెండు చేతులా సందునా
నలుగుతు వుండే బాగుందా

ఆమె : మరి మరి అడుగకు తెలిసెను తెలిసెను ॥పల్లవి॥

అతడు : వామన గుంటలు ఆడేదా
ఒళ్ళో కబుర్లు చెప్పేదా
చక్కిలి గింతలు పెట్టేదా
చెక్కిలి ముద్దులు ఇచ్చేదా

ఆమె : ఓహో–హో – అహాహ – అడగకు – అడగకు ॥పల్లవి॥

అతడు : అందాల వస్తువు పట్టైనా
అసలు రేపటు ఎటులోనా
విషయం వివరం తెలిసిందా
చిటుక ఉండా మిగిలిందా

ఆమె : మరి మరి అడగకు తెలిసెను తెలిసెను ॥పల్లవి॥

పాట నెం. 4

రచన : శ్రీ శ్రీ

పాడినవారు : రామకృష్ణ, కోర

పల్లవి : ఉన్నదానితో పోరాటం
లేనిదానికై ఆరాటం
ఉన్నది ఒద్దు లేనిది ముద్దు
ఏదీ ఆశకు హద్దు

చరణం : ఎండమావిలో నీరు దొరుకునా
గాలిమేడలో బ్రతుకు సాగునా
ఈవలి గట్టున మేసే ఆవుకు
ఆవలి గట్టే ఎంతో పచ్చన
తీరిందా నీ భ్రమ - ఇది
ఫలితం లేని శ్రమ ॥పల్లవి॥

చరణం 2 దూరపు కొండలు నునుపని తలచి
దగ్గర వారికి దూరమైతివి
కోరిన సిరులే ఉరులై పోయెను
మనసూ మమతలు కరువై పోయెను
చివరికి మిగిలెను పరితాపం
స్వయంకృతం నీ అపరాధం ॥పల్లవి॥

నటీ నటులు

రామకృష్ణ, కాంచన, మురళీమోహన్, జయంచిత్ర
రాజబాబు, మమత, కాకరాల, నిర్మల

సాంకేతిక నిపుణులు

మూలకథ	–	ఎ. ఎస్. ప్రకాశం
సంభాషణలు	–	బొల్లిముంత శివరామకృష్ణ
పాటలు	–	దాశరథి, శ్రీశ్రీ, వేటూరి సుందర్రామమూర్తి, అప్పలాచార్య
నేపథ్యగాయకులు	–	పి. సుశీల, యస్.పి. బాలసుబ్రహ్మణ్యం రామకృష్ణ, యల్. ఆర్. అంజలి
నృత్య దర్శకులు	–	రాజు – సుందరం
శిల్పి	–	[illegible]
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	–	[illegible] ప్రసాద్
ప్రొడక్షన్ మేనేజరు	–	అట్లూరి గంగాధరరావు
స్టిల్స్	–	మోహన్
మేకప్	–	అంకిరెడ్డి
పబ్లిసిటీ	–	[illegible]
కెమెరా	–	[illegible]
అసోసియేట్ డైరెక్టర్స్	–	ఎ. కోదండరామిరెడ్డి, టి. ప్రసాదరావు యస్. మల్లయ్యరెడ్డి
నిర్మాణ నిర్వాహకులు	–	టి. ప్రసాదరావు
సంగీతం	–	చక్రవర్తి

దర్శకత్వం :
వి. మధుసూదనరావు

నిర్మాత :
అట్లూరి హనుమంతరావు


హరి ప్రసాద్ కంబైన్స్
పొరుగింటి
పుల్లకూర
వి. మధుసూదనరావు
అట్లూరి హనుమంతరావు